ఉచిత వైద్య శిబిరాలు

పెగడపల్లి, జూన్ 13: పెగడపల్లి మండలం రాములపల్లి గ్రామంలో గురువారం అంబేద్కర్ సంఘం మండల నాయకుడు దీకొండ మహేందర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ఎస్ఐ జాడి రామకృష్ణ ప్రారంభించగా, జగిత్యాలకు చెందిన సాయిరాం దవాఖాన వైద్యులు గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కడారి సుప్రియ-తిరుపతి, విండో మాజీ చైర్మన్ అమిరిశెట్టి లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి శివ, కారోబార్ మల్లయ్య, నాయకులు దీకొండ మహేందర్, కట్ల శ్రీనివాస్, మల్లేశం, లక్ష్మణ్, రాధవ్వ పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, జూన్ 13: మండలంలోని కల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో డాక్టర్ ఎల్వీ ప్రసాద్ కంటి దవాఖాన (సిరిసిల్ల) ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు ఆకాశ్, నిఖిల్, అజయ్, సుధీర్ గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంజయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు శ్రీ నేదూరి వంశీ, S/o. రవి, బాలరాజుపల్లి, మర్రిపల్లె గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయంలో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని విస్తీర్ణం: 366.66 చ॥గ॥ మరియు దీని యొక్క సర్వే నెం. 387, కొడిమ్యాల గ్రామం మరియు మండలం, జగిత్యాల జిల్లా, నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పై ఆస్థికి సంబంధించి ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఏలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ వ్యాజములు ఉన్నచో ఈప్రకటన వెలువడిన (7) దినములలోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని దృవీకరించబడును.

తేది: 13-07-2024 స్థలము: సిరిసిల్ల

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I JUBARTHI GANGARAJ, R/o. 1-93, Pembatla, Jagtial, TG. Have changed my name as JUMBARTHI GANGARAJU W/o. JUMBARTHI LAXMINARAYANA.
NTK-319915

CHANGE OF NAME

★I JUBARTHI NARSAIAH, R/o. 1-93, Pembatla, Jagtial, TG. Have changed my name as JUMBARTHI NARSAIAH W/o. JUMBARTHI LAXMAIAH.
NTK-319917

CHANGE OF NAME

★I JUBARTHI LAXMINARAYANA, R/o. 1-93, Pembatla, Jagtial, TG. Have changed my name as JUMBARTHI LAXMINARAYANA S/o. JUMBARTHI NARSAIAH.
NTK-319916

CHANGE OF NAME

★I MUSKU PAVANI @ KUNTA GANGALAXMI H.No. 8-26, GOLLAPALLY, JAGTIAL, TG Before Marriage KUNTA GANGALAXMI After Marriage changed my name as MUSKU PAVANI W/o. KARUNAKAR REDDY.
NTK-319914

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

విద్యతోనే బంగారు భవిష్యత్

కోరుట్ల: విద్యార్థినికి యూనిఫాం, పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల , పక్కన అధికారులు, ప్రజాప్రతినిధులు

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు అందజేత

మారుతీనగర్, జూన్ 13: విద్యతోనే భవిష్యత్‌కు బంగారు బాటలు వేయవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆయన అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారి ప్రగతికి సహకరించాలన్నారు. ప్రతి మూడు నెలలకోసారి విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో మీటింగ్ ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. కాగా, పలువురు విద్యార్థులు గీసిన చిత్రాలను చూసి ఎమ్మెల్యే అభినందించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని విద్యార్థినులకు హామీ ఇచ్చారు. అంతకు ముందు విద్యార్థినులు ఎమ్మెల్యేతో పాటు అధికారులకు ఘన స్వాగతం పలికారు. సమావేశంలో మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత, ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మోహన్, మెప్మా ఏవో శ్రీనివాస్‌గౌడ్, ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ, మెప్మా డీఎంపీ సోమిడి శివ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

కోరుట్ల, జూన్ 13: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన చేస్తారని, తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. ఎఖీన్‌పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆయన విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలకు నిధులు కేటాయించి సుందరంగా తీర్చిదిద్దినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో ఆనంద్‌కుమార్, జడ్పీటీసీ లావణ్య, ఎంపీపీ తోట నారాయణ, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఎంఈవో నరేశం, కౌన్సిలర్ సుజాత, ప్రధానోపాధ్యాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యాబోధన చేయాలి

యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు

- 'మన ఊరు-మన బడి పనులు' వెంటనే పూర్తి చేయాలి
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందజేత

రాయికల్, జూన్ 13: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ సూచించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆయన బడిబాటలో భాగంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు, నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంటుందన్నారు. మన ఊరు-మన బడి కింద ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కరోనా కష్ట కాలంలో సైతం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విద్య, పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు విశేష కృషి చేశారన్నారు. పేద, మధ్యతరగతి పిల్లల కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా గురుకులాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రూ. కోటి 31 లక్షలతో జడ్పీ, మండల పరిషత్ పాఠశాలల్లో సదుపాయాలు కల్పించామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు, జడ్పీటీసీ జాదవ్ అశ్విని, వైస్ చైర్‌పర్సన్ గండ్ర రమాదేవి, జిల్లా అధికారి లక్ష్మీనారాయణ, తహసీల్దార్ ఎండీ ఖయ్యూం, ఎంఈవో గంగాధర్, ఎంపీడీవో చిరంజీవి, కౌన్సిలర్లు అనురాధారమేశ్, తురగ శ్రీధర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సోహెల్, మహేందర్ బాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



విద్యార్థినికి యూనిఫాం, పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సత్యం, కలెక్టర్ యాస్మిన్ బాషా

- దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉంది
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

కొడిమ్యాల, జూన్ 13: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యనందిస్తున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు మల్యాలలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం వారు విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. అమ్మ ఆదర్శ పథకం కింద కొడిమ్యాల మండలంలో 26 పాఠశాలలను ఎంపిక చేసినట్లు చెప్పారు. పనులు పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈవో జగన్‌మోహన్, ఆర్డీవో మధుసూదన్, డీపీవో దేవరాజం, డీఆర్డీవో సంపత్ రావు, ఎంపీపీలు మేన్నేని స్వర్ణలత, ఆగంతపు రవళి, తహసీల్దార్లు రాజమణి, మునీందర్, ఎంపీడీవో స్వరూప, మండల విద్యాధికారి శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, నాయకులు చిలువేరి నారాయణగౌడ్, గడ్డం జీవన్‌రెడ్డి, దారం ఆదిరెడ్డి, దొంగ ఆనందరెడ్డి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ముత్యం శంకర్‌గౌడ్, మ్యాక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలి

సిబ్బందిని మండుల వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మెట్‌పల్లి, జూన్ 13: రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల వైద్య సిబ్బందిని ఆదేశించారు. మెట్‌పల్లి ప్రభుత్వ దవాఖానను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో ఐసీయూ, ఎక్స్‌రే, ఫార్మసీ, ల్యాబ్, వార్డులను పరిశీలించారు. వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని వైద్యులకు సూచించారు. దవాఖానలో సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని, పరిష్కరిస్తానని చెప్పారు. కార్యక్రమంలో వైద్యుడు అమరేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడి కూలి మృతి

ఇబ్రహీంపట్నం, జూన్ 13: మండల కేంద్రానికి చెందిన పొన్నవేని బాలకిషన్(39) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. ఎస్ఐ అనిల్ తెలిపిన వివరాల ప్రకారం... బాలకిషన్ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో బుధవారం కూలీ పనికి వెళ్లాడు. పని పూర్తయిన తర్వాత కాళ్లు కడుక్కునే సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి మృతి చెందాడు. బాలకిషన్ భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు.

ఎమ్మెల్సీకి వినతి

జగిత్యాల, జూన్ 13: పీఎస్ హెచ్ఎం పదోన్నతుల్లో బీఈఉడీ చేసిన వారిని కూడా పరిగణనలోకి తీసుకొని పదోన్నతులు కల్పించాలని జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని ఉపాధ్యాయ సంఘాల నాయకులు గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఎమ్మెల్సీ స్పందించి సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకులు యాళ్ల అమర్‌నాథ్ రెడ్డి, తూంగురి సురేశ్, మచ్చ శంకర్, బోగ రమేశ్, గంగాధరి మహేశ్, గొల్లపల్లి మహేశ్ గౌడ్, బోనగిరి దేవయ్య, యెన్నం రాంరెడ్డి, దూమల శంకర్ బాబు, బోయినపల్లి ఆనందరావు, శ్రీనివాస్ గౌడ్, హరికిరణ్, ప్రసాద్ రావు, రాంచంద్రం, నరేందర్, రాజశేఖర్, నరేందర్ రావు, నర్సయ్య, పవన్ కుమార్ పాల్గొన్నారు.

హుండీల లెక్కింపు

కొడిమ్యాల, జూన్ 13: నల్లగొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన హుండీలను గురువారం లెక్కించారు. ఆదాయం రూ. 4 లక్షల 66 వేల 38 వచ్చినట్లు ఈవో ఉడుతల వెంకన్న తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నాడి సత్యనారాయణరావు, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సత్యానారాయణ, జూనియర్ అసిస్టెంట్ కమలాకర్, అర్చకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాల అర్బన్, జూన్ 13: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ సమీయొద్దీన్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం ఆయన ర్యాపిడ్ రెస్పాన్స్ టీం, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో మాట్లాడుతూ, వానకాలంలో కలుషిత ఆహారంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఫుడ్ ఇన్‌స్పెక్టర్ హోటళ్లు, ప్రైవేట్ వసతి గృహాల్లో తనిఖీలు చేపట్టాలని సూచించారు. సీజన్ వ్యాధులకు సంబంధించి జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామని, టోల్ ఫ్రీ నంబరు 8328291125లో సంప్రదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ పూర్ణచందర్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష, పశు సంవర్ధక శాఖ అధికారి రాజేందర్, ఎపీమాలజిస్టు వంశీకృష్ణ, ఎన్‌హెచ్ఎం, డీపీవో స్వామి, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ సత్యనారాయణ, డెమో తులసీ రమణ, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీధర్, హెచ్ఈ భూమేశ్వర్, హెచ్ఐవో సాగర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

టీహబ్ సేవలను వినియోగించుకోవాలి

జిల్లా కేంద్రంలోని టీహబ్‌లో 112 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని, జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ఇన్‌చార్జి వైద్యాధికారి సమీయొద్దీన్ కోరారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఆయన టీ హబ్‌పై వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగిత్యాల టీ హబ్ సేవలందించడంలో రాష్ట్రంలో మూడో స్థానంలో ఉందన్నారు.

పాఠశాలను బలోపేతం చేస్తున్నం

సారంగాపూర్, జూన్ 13: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను పార్టీలకతీతంగా బలోపేతం చేస్తున్నామని ఎంపీపీ మస్తరి రమేశ్ పేర్కొన్నారు. బీర్‌పూర్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, మండలంలోని 16 గ్రామాల నుంచి విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారని తెలిపారు. పాఠశాల ప్రారంభంలోనే ప్రభుత్వం విద్యార్థులకు యూనిఫాంలు, బుక్స్ అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పాత పద్మ-రమేశ్, ఏపీడీ చరణ్ తేజ, డీపీఎం వెంకటేశం, ఎంపీడీవో లచ్చాలు, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో రామకృష్ణరాజు, ప్రధానోపాధ్యాయులు సంగనబట్ల నర్సింహమూర్తి, రమ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీలత, కమిటీ సభ్యులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ నిర్మాణ పనులు నిలిపి వేయాలి

పెగడపల్లి, జూన్ 13: పెగడపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న సెల్ టవర్ పనులను నిలిపి వేయాలని పలువురు గ్రామస్తులు గురువారం ఎస్ఐ రామకృష్ణకు ఫిర్యాదు చేశారు. సెల్ టవర్‌తో వచ్చే రేడియేషన్‌తో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున పనులను నిలిపి వేయాలని ఫిర్యాదులో కోరారు. ఈ విషయమై గ్రామ ప్రత్యేకాధికారి మహేందర్‌ను వివరణ కోరగా సెల్ టవర్ నిర్మాణానికి అనుమతి కోసం గ్రామ పంచాయతీకి ఎలాంటి దరఖాస్తు రాలేదని తెలిపారు. సెల్ టవర్ కంపెనీ వారు అనుమతి కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసినట్లు తెలిసిందని, పంచాయతీ కార్యదర్శి సెలవులో ఉన్నందున ఈ విషయమై తమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

గుంతలో పడి బాలుడికి గాయాలు

మల్లాపూర్, జూన్ 13: మండల కేంద్రంలోని గడ్డమీది ఏరియాలో గ్రామ పంచాయతీ అధికారులు మంచినీటి సమస్య పరిష్కారం కోసం తవ్వి వదిలేసిన గుంత ప్రమాదకరంగా మారింది. కాలనీకి చెందిన బింగి మనస్విత్ అనే బాలుడు ప్రమాదవశాత్తు గుంతలో పడగా తలకు గాయాలయ్యాయి. సుమారు పది రోజుల క్రితం గుంతను తవ్వి వదిలేశారని, పలుమార్లు గ్రామ పంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గుంతను పూడ్చివేయాలని కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల, జూన్ 13: జిల్లా కేంద్రంలోని 4వ వార్డులో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని గురువారం కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. బైపాస్ రోడ్డులోని దేవిశ్రీ గార్డెన్ సమీపంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని తన దృష్టికి వచ్చిందని, విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

అంగన్‌వాడీ చిన్నారులకు ఏకరూప దుస్తులు

పెగడపల్లి, జూన్ 13: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు యూనిఫాం అందించేందుకు ప్రభుత్వం సంకల్పిస్తున్నట్లు తెలిసింది. మూడు నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు అందించేందుకు ప్రభుత్వం పలు డిజైన్లను ఐసీడీఎస్ కార్యాలయానికి పంపినట్లు సమాచారం. ఒక్కో చిన్నారికి రెండు జతల చొప్పున ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తుండగా, మహిళా సంఘాల సభ్యులతో కుట్టించేందుకు గానూ క్లాత్ అందజేసినట్లు తెలిసింది.

వాహనాల తనిఖీ

జగిత్యాల అర్బన్, జూన్ 13: జిల్లా వ్యాప్తంగా గురువారం రవాణా శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పాఠశాలల బస్సులు, పలు వాహనాలను తనిఖీ చేశారు. పత్రాలు సక్రమంగా లేని వాహనదారులకు జరిమానా విధించారు. వాహనదారులు నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖాధికారి వంశీధర్ తెలిపారు.

మంచినీటి బావి మరమ్మతులు పరిశీలన

రాయికల్, జూన్ 13: రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను గ్రామస్తులు ఇటీవల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, మంచినీటి బావి మరమ్మతులకు నిధులు కేటాయించారు. కాగా, బావిలో మరమ్మతులు చేపడుతుండగా, గురువారం ఎమ్మెల్సీ పరిశీలించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

అంగన్‌వాడీ ఆధ్వర్యంలో బడిబాట

జగిత్యాల రూరల్, జూన్ 13: పట్టణంలోని అరవింద్‌నగర్‌లో గల అంగన్‌వాడీ కేంద్రం-2లో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్రమాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు దయామతి, యతీశ్వరి, నీలవేణి, రజినీ, కళావతి, భాగ్యలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

ఉద్యోగమేళాను సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల రూరల్, జూన్ 13: జగిత్యాలలోని జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో ఈనెల 15న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సత్తమ్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్‌బీఐ బీమా కంపెనీలో బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ 7 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలి

బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, జూన్ 13: డబుల్ బెడ్రూం ఇండ్లల్లో పూర్తి స్థాయిలో వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని నూకపల్లి డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులు (కేసీఆర్‌నగర్ కాలనీ) గురువారం పోచమ్మ బోనాలు నిర్వహించగా, ఎమ్మెల్యే హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగిత్యాలలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, కేటీఆర్, కవిత సహకారంతో రూ.300 కోట్లతో 4520 డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించినట్లు తెలిపారు. డబుల్ బెడ్రూం ఇండ్ల కాలనీలో పూర్తి స్థాయిలో వసతుల కల్పనకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

మేడిపల్లి, జూన్ 13 : మేడిపల్లి మండలం కాచారం గ్రామానికి చెందిన చిట్యాల సాగర్, భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పోతురాజు రాజేశం, భీమారం మండల కేంద్రానికి చెందిన నల్ల రమేశ్ ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబాలను గురువారం విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ మేడిపల్లి, భీమారం మండలాల అధ్యక్షులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, నాయకులు మార్గం నర్సారెడ్డి, ఉత్కం శంకర్‌గౌడ్, చెక్కపెల్లి సంజీవ్, బక్కూరి నరేశ్ తదితరులున్నారు.

బ్యాంక్ మేనేజర్‌కు సన్మానం

మల్లాపూర్, జూన్ 13: మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా పనిచేసి బదిలీపై వెళ్లిన రాజును ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం దేవరాజ్ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. కార్యక్రమంలో సీసీలు లక్ష్మీరాజం, స్రవంతి, వీవోఏలు కృష్ణవేణి, జయ, రోజ, ప్రవళిక, వసంత, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల రూరల్, జూన్ 13: తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు-2025 కోసం